క్లుప్తంగా

ఘనంగా గంగానమ్మ జాతర

తోట్లవల్లూరు: గంగానమ్మ జాతర కార్యక్రమాలు వైభవంగా ముగిశాయి. మండలంలోని భద్రిరాజుపాలెం, చాగంటిపాడు శివారు కళ్లంవారిపాలెం, దేవరపల్లి గ్రామాల్లో పోతురాజు, గంగానమ్మ జాతర రెండు రోజులపాటు ఘనంగా జరిగింది. మొదటి రోజైన శనివారం పోతురాజు గెడ ఊరేగింపు, రెండో రోజైన ఆదివారం అమ్మవారికి మొక్కుబడుల చెల్లింపు కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని గంగానమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాలపొంగళ్లు, పూలు, పండ్లతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గ్రామస్తులు, బంధు, మిత్రులతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

పేకాటరాయుళ్ల అరెస్ట్

గుడివాడరూరల్: పేకాట, కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ బెజవాడ తులసీధర్ పేర్కొన్నారు. స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలోని మందపాడు కాలనీలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీస్ సిబ్బందితో దాడి చేయగా ముగ్గురు జూదలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.7050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే ఆయా ప్రాంతాల్లోని ప్రజలు పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం ఉంచుతామని స్పష్టం చేశారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ తులసీధర్ హెచ్చరించారు.

ఘనంగా దేవస్థానం వార్షికోత్సవం



గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం 15వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి అభిషేకాలతో పాటు పుష్పార్చన, పంచ హారతులను వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితులు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేషం గోపి, ఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానంలో కంప తొలగింపు



గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ గ్రామంలో దళితవాడకు చెందిన శ్మశాన వాటికను శుభ్రంచేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్మశాన వాటికలో ముళ్లకంప భారీగా పెరిగిపోవడంతో ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో కంప తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలు సైతం శ్మశాన స్థలం పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలని ఆమె కోరారు. నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సేవకులకు సన్మానం



పెడన: విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అత్యవసర సేవలందించిన 104, 108 సిబ్బందిని స్థానిక సహాయ ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. ఆదివారం స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్‌ఖాన్ అధ్యక్షతన స్థానిక యువ పారిశ్రామికవేత, ప్రజా సేవకుడు గాజుల సాంబయ్య సహకారంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సహాయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫౌండేషన్ బాధితులకు ఆర్థిక సాయంతోపాటు ఉత్తమ సేవలందిస్తున్న 104, 108 సిబ్బందిని గుర్తించి సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా సేవా పురస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. అరబిందో ఎమర్జన్సీ సర్వీసెస్ ఏపీ ప్రాజెక్టు మేనేజరు సత్యనారాయణ, జోనల్ మేనేజరు శివరాకేష్, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టరు ఎస్‌బీ సతీష్, 108 విభాగం మేనేజరు ఎల్. హరీష్‌రెడ్డి, పలు డివిజన్ల కో–ఆర్డినేటర్లు, ఫౌండేషన్ సభ్యులు, 104, 108 సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పెన్షనర్ల వితరణ

మచిలీపట్నంటౌన్: 28వ డివిజన్‌కు చెందిన పింఛనుదారు అబ్దుల్ షాజాది ఇటీవల మృతి చెందారు. డివిజన్‌కు చెందిన తోటి పింఛనుదారులు ఒక్కొక్కరు రూ. 100 చొప్పున సేకరించిన మొత్తం రూ. 36,200 వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి షేక్ మొహమ్మద్ సాహెబ్ సమక్షంలో షాజాది కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో తాహెర్ పాషా, ఆరిఫ్, రిజ్వాన్, సలీమ్, మక్బుల్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

కలిదిండి: శ్రీరామ భక్తాంజనేయు స్వామివారి దివ్యమైన ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై వెల్లివిరియాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కలిదిండిలో పాతాళ భోగేశ్వర స్వామిరోడ్‌లో ఆదివారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మహా యాగశాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన అఖండ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ లు కూనంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, కలిదిండి సర్పంచ్ దంపతులు మసీముక్కల మారుతి ప్రసన్న, గుడివాడ ఫణికుమార్ దంపతులు, పోతురాజుల లక్ష్మణరావు దంపతులు, ఏఎంసీ మాజీ చైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు పాము రవి కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు వడుపు రామారావు, ఎంపీటీసీ సభ్యులు నీలి సుమన్, గోదావరి సత్యనారాయణ, ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, మారుబోయిన విష్ణు, మంగినేని భాస్కరరావు, చిట్టూరి రంగారావు, చిట్టూరి బాలకృష్ణ, నిమ్మకాయల కృష్ణ, పేటేటి వివేకానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



శ్యామలాంబ దేవస్థానం వద్ద రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్, కుటుంబ సభ్యులు

కైకలూరులో ఏకాదశ రుద్రాభిషేకం..

కైకలూరు: కార్తికమాసం సందర్భంగా చటాకాయి గ్రామ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో కైకలూరు శ్యామలాంబ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో 59వ నమామి సాయి శత రుద్రీయం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మహాశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, శ్యామలాంబ, రామలింగేశ్వర, మీసాల వెంకన్న స్వామి దేవస్థానాల చైర్మన్లు గుర్రం రాంబాబు, బూరుబోయిన మోహనరావు, బొప్పన శివప్రసాద్, ప్రముఖులు పేటేటి నాగభూగేశ్వరరావు, సాన శ్రీనివాసరావు, పోలవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

జమీగొల్వేపల్లి(పామర్రు): మహిళా అభ్యుదయానికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషా దేవి అన్నారు. జమీగొల్వేపల్లిలోని శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళలకు విద్యార్థులకు రంగవల్లిల పోటీలను నిర్వహించారు. పెద్దు ఉమా మహేశ్వరి పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.నాగసురేష్, మహిళా మండలి సభ్యులు, డ్వాక్రా సంఘాల మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. పామర్రు నాలుగురోడ్ల కూడలి వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పెదపూడి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు చింతా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ముగ్గుల పోటీలు....

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు, అంగలూరు గ్రంథాలయాల్లో వారోత్సవాల్లో ఆదివారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కౌతవరం, డోకిపర్రు గ్రంథాలయాల్లో వారోత్సవాలను గ్రంథాలయాధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు టి.వాణి, పి.వి.వి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: అగినపర్రు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. బాలికలకు మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు బొబ్బా లావణ్య పోటీలను పర్యవేక్షించారు. గురజాడ గ్రంథాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ పూలమాలేసి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన సంఘ సేవకురాలు బి.అంజమ్మను సత్కరించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు గ్రంథపాలకుడు సాంబశివరావు తెలిపారు.

కైకలూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా 20 మంది బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.పార్వతీశం వ్యవహరించారు. గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం విజేతలకు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చేతుల మీదుగా బహుమతులు అందిస్తామని తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది లక్ష్మి, వాణి, రాంబాబు, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించి ఎక్సైజ్ సీఐ నాగమణిని సత్కరించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని శాఖా గ్రంథాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ముగింపురోజున బహుమతులు అందజేస్తామని ఇన్‌చార్జ్ అధికారి పి. శాంతి తెలిపారు. నందివాడ శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం జరిపారు. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి ఎల్. జయరాజు తెలిపారు. తమిరిశ శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి యు. శివకుమార్‌రెడ్డి తెలిపారు.

మండవల్లి: మండవల్లి గ్రంథాలయంలో వారోత్సవాలు, ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఇందిరా గాంధీ చిత్ర పటానికి షేక్ పర్వీన, ఏఎస్ఎం ఎ.పద్మ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిశా చట్టంపై అవగాహన కల్పించారు.

దిశ చట్టంపై అవగాహన

కలిదిండి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కలిదిండి, కోరుకొల్లు గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఆదివారం రంగవల్లి పోటీలు నిర్వహించారు. మహిళా పోలీస్ ఎం.తులసి మారుతి దిశచట్టంపై అవగాహన కల్పించారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కలిదిండి గ్రంథాలయాధికారి జే.రమేష్ బాబు, కోరుకొల్లు గ్రంథాలయాధికారి రాఘవు తదితరులు పేర్కొన్నారు.



ఇందిరా గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యక్షురాలు ఉషాదేవి



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న గ్రంథాలయ సిబ్బంది



కైకలూరు గ్రంథాలయంలో విద్యార్థులు



మండవల్లి గ్రంథాలయంలో..



దిశ యాప్ ఉపయోగాలు వివరిస్తున్న దృశ్యం



అగినపర్రులో ముగ్గుల పోటీల్లో విద్యార్థులు

ముగిసిన రాములవారి గ్రామోత్సవం



రాముల వారి విగ్రహానికి హారతులు ఇస్తున్న భక్తులు

పామర్రు: గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ రాములవారి గ్రామోత్సవ కార్యక్రమాలు ఆదివారం ముగిసింది. గ్రామంలోని తోట, బాపూజీపేట, జమ్మిచెట్టు సెంటర్, శివాలయం వీధి, గఫార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో రాముల వారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీ వేణుగోపాల బృందావన భజన సమాజం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. భజన సమాజం భక్తీ గీతాలను ఆలపిస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు హారతులు ఇచ్చారు. స్థానిక గ్రంథాలయం బజారులోని బొమ్మారెడ్డి నారాయణరెడ్డి ఇంటి వద్ద అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు సుమారు 2 వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో పూజాది కార్యక్రమాలను నిర్వహించి సమారాధనను ముగించారు. భజన గురువు కొల్లి సత్యనారాయణరెడ్డి సభ్యులు రామిరెడ్డి, మనోహర్ రెడ్డి, దేవిరెడ్డి మోహన్‌రెడ్డి, భీమవరపు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘీయులు ఐక్యంగా ఉండాలి



నాగాపురంలో గౌడ సంఘీయుల కార్తిక వనసమారాధన

కైకలూరు: గౌడ సంఘీయులందరూ ఐకమత్యంతో మెలిగి రాజ్యాధికారం సాధించాలని పలువురు గౌడ సంఘ నాయకులు అన్నారు. నియోజకవర్గ గౌడ సామాజికవర్గ కార్తిక వనసమారాధన ఆటపాక శివారు నాగాపురం ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆదివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బత్తిన శ్రీకాంత్ దంపతులు ఉసిరి చెట్టుకి, శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. సభాధ్యక్షుడిగా పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు వ్యహరించారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికలు మాట్లాడుతూ సర్దార్ పాపన్న, గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొత్తం 10 వేల మంది కార్తిక భోజనాలు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, కొనకళ్ళ బుల్లయ్య, జాతీయ గౌడ సంఘ అధ్యక్షులు వట్టికూటి రామారావు, చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్, వీరమల్లు నరసింహారావు, పోసిన పాపారావు గౌడ్, పరసా వీర్రాజు, మిడతా చందు, పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘ అధ్యక్షుడు పోలగాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లా శ్యామలరాజ్ గౌడ్, దాసరి శ్రీనివాస్, వైద్యులు కాగిత కృష్ణ చంద్, బత్తిన వెంకటేశ్వరరావు, మారగాని గణపతి, మోదుగుమూడి లక్ష్మయ్య పాల్గొన్నారు.

రేపు నాయీబ్రాహ్మణ కార్తిక వనసమారాధన

కైకలూరు: విజయ శ్యామల నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో కలిదిండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి కార్తిక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. నాయీ బ్రహ్మణ వృత్తి, వైద్య, ఉద్యోగ, వాయిద్య కళాకారులు కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు.

కేంద్రప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

మచిలీపట్నంటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలతో ఆయా వర్గాలను మోసం చేస్తోందని, వారి విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. ఉమామహేశ్వరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆదివారం స్థానిక బుట్టాయిపేటలోని జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో ఆయా వర్గాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలతో పాటు ప్రజలు బీజేపీని గద్దె దించి బుద్ధి చెప్పాలని కోరారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరించిందన్నారు. కార్మిక సంఘాల పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్రం అమలు చేయని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరుగనున్న 48 గంటల మహాధర్నాలో కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు వై. నరసింహారావు, ధనశ్రీ, రాజేశ్వరరావు, రంగారావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

108, 104 సిబ్బందికి సత్కారం

గుడివాడ టౌన్: ప్రముఖ పారిశ్రామికవేత్త గాజుల సాంబయ్య నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పెడనలో జరిగిన ఆపద్బాంధవులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో భాగంగా గుడివాడ డివిజన్‌కు చెందిన నలుగురు 108, 104 సిబ్బందిని సత్కరించారు. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ సతీష్‌కుమార్, గుడివాడ డివిజన్ ఇన్‌చార్జ్ ప్రశాంత్, 108 అంబులెన్స్‌కు చెందిన వి.సత్యన్నారాయణ, పి. శ్రీనివాసరావు, నందివాడ మండలానికి చెందిన సుమన్, నాగమల్లేశ్వరిలను ఘనంగా సత్కరించారు.

ప్రతిభావంతులకు సత్కారం



క్రీడాకారులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ కిషోర్‌బాబు, తదితరులు

తోట్లవల్లూరు: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు మంచి ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు లభిస్తాయని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్‌బాబు తెలియజేశారు. మండలంలోని గరికపర్రులో బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత బొమ్మారెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బీవీఆర్ యూత్ ఆధ్వర్యాన గరికపర్రు, కుమ్మమూరు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఆదివారం ఘనసన్మానం జరిగింది. తైక్వాండోలో రాష్ట్ర స్థాయిలో అండర్–18 విభాగంలో ఇటీవల గోల్డ్‌మెడల్ సాధించిన ఉయ్యూరు విక్రమసింహ, అండర్–16 విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించిన ఉయ్యూరు చక్రి, కోచ్ శ్రీనివాస్, నేషనల్ కబడ్డీకి అర్హత సాధించిన చింతలపూడి హారిక, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నుంచి మైక్రోబయాలజీ విభాగ పరిశోధకుడిగా డాక్టరేట్ పొందిన చౌటపల్లి చిరంజీవిని బీవీఆర్ యూత్ తరపున జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ కిషోర్‌బాబు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు, నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, బీవీఆర్ యూత్ గౌరవాధ్యక్షుడు పొట్లూరి గోపాలకృష్ణ (బేబీరావు), కుమ్మమూరు సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బోలెం నాగమల్లేశ్వరరావు (చంటి), చింతలపూడి సుబ్బారావు, బీవీఆర్ యూత్ అధ్యక్షుడు మరీదు జలధర శ్యామ్, కార్యదర్శి సుబ్బారెడ్డి, పలువురు యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సందడిగా వన సమారాధన



గోపూజ చేస్తున్న ఎన్టీఆర్ వాకర్స్‌క్లబ్ సభ్యులు

గుడివాడ టౌన్: కార్తిక వనసమారాధనలు పట్టణంలో ఆదివారం పలు ప్రాంతాల్లో నిర్వహించారు. స్థానిక ప్రణవాశ్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనలో ప్రణవాశ్రమం పీఠాధిపతులు స్థైర్యానంద సరస్వతి ఆధ్వర్యంలో ఉసిరి చెట్టు వద్ద గోపూజ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా దుర్గా రామకృష్ణ, జిల్లా గవర్నర్ రామలింగరాజు, బొగ్గారపు తిరుపతయ్య, లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక వాసవీ కల్యాణ మండపంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధనలు జరిగాయి. మహిళలకు, చిన్నారులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సేవాసంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు పీవీ శేషగిరిరావు, మారుతీ ప్రసాద్, డి. సరస్వతి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో కర్ణభక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తిక సమారాధనలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా పొన్న మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మా సత్యన్నారాయణ, కోశాధికారి తిప్పా కోటేశ్వరరావు, 17 మంది పాలకవర్గ సభ్యులతో నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.

అన్నసమారాధన



వంటకాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: స్థానిక నీలామహల్ రోడ్‌లో శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం భారీ అన్నసమారాధన జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ముఖ్య అతిథిగా అన్నసమారాధనను ప్రారంభించారు. తొలుత ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కటాక్షం కొడాలి నానీకి మెండుగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ అమ్మవారి దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భంగా శాంతి నిమిత్తం అన్నసమారాధన ఆలయ నిర్వాహకులు చేపట్టారని, అమ్మవారి కటాక్షం గుడివాడ పట్టణ ప్రజలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అన్నివేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆలయ అర్చకుడు పునీత్‌శర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీ నారాయణరెడ్డి, పాలడుగు రామ్‌ప్రసాద్, విజయ్, ఆలయ ఈఓ కె.సురేష్‌బాబు, పాలకమండలి చైర్మన్ నయనవరపు శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ పోరాటం

ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



మాట్లాడుతున్న కేఎస్ లక్ష్మణరావు

గుడివాడ టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలను అందించడంలో యూటీఎఫ్ గత 50 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన 48వ జిల్లా కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్నారు. గతంలో సౌకర్యాలు లేనప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కాలినడకన, సైకిళ్లపైన, వర్షాకాలం బురదలో నడిచి సమాచారం అందజేసేవారన్నారు. ఈ పరిస్థితి నుంచి ప్రారంభమైన యూటీఎఫ్ సేవలు ఇప్పటి వరకు నిరంతరాయంగా అందజేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన వసతులు పొందడంలో వెనుకడుగు వేయరాదని అప్పుడే యూనియన్ పట్ల ఉపాధ్యాయులకు నమ్మకం కలుగుతుందన్నారు. మాజీఎమ్మెల్సీబొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు, రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, ఎస్.మనోహర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సుందరయ్య పాల్గొన్నారు.

రజక సంఘం సాయం



చంద్ర కుటుంబానికి సాయం అందిస్తున్న సుబ్బారావు

చల్లపల్లి: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన జర్నలిస్ట్ క్లోపల్లి చంద్ర కుటుంబానికి పాగోలు గ్రామ రజక జన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఆదివారం స్థానిక రజక బజారులోని చంద్ర ఇంటి వద్ద అతని పిల్లలకు రూ.21 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘ అధ్యక్షుడు పాగోలు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ముక్కొల్లు శ్రీనివాసరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ చల్లపల్లి ప్రెస్ క్లబ్ ద్వారా రూ.10 వేల సహాయాన్ని చంద్ర కుటుంబానికి అందజేశారు. మంగళాపురం రావెళ్ల కృష్ణ సేవా సమితి తరపున రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సమితి అధ్యక్షుడు నిడమానూరి దిలీప్ కుమార్ ప్రెస్‌క్లబ్ ద్వారా అందచేశారు.